క్లుప్తంగా

పెట్రోల్ కొరత లేకుండా చూడాలి

గుండాల: స్థానిక జీసీసీ బంక్‌లో డీజిల్, పెట్రోల్ కొరత లేకుండా అధికారులు చూడాలని ఎంపీపీ ముక్తి సత్యం, సర్పంచ్ కోరం సీతారాములు అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... బడ్జెట్ లేక పెట్రోల్ కొరత ఏర్పడిందని డీఎం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. బంక్ నుంచి వస్తున్న సొమ్ము ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. నిత్యం ఇలా పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడుతుండడంతో రైతులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి కొరత లేకుండా తక్షణమే పెట్రోల్, డీజిల్ తెప్పించాలని డిమాండ్ చేశారు.

చలివేంద్రం ఏర్పాటు

భద్రాచలంఅర్బన్: వాసవీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో రేపాక వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం వారి కుమారులు రేపాక సాయి భాస్కర్, రేపాక శ్రీనివాస్లు తాతగుడి సెంటర్లోని ఆంజనేయస్వామి గుడి వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు. శుక్రవారం ఈ చలివేంద్రాన్ని భద్రాచలం చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి కంభంపాటి సురేష్ కుమార్ ప్రారంభించారు. వాసవి క్లబ్ అంతర్జాతీయ సమన్వయకర్త, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు చారుగుళ్ల శ్రీనివాస్, క్లబ్ అధ్యక్ష కార్యదర్శి కోశాధికారి రేపాక శ్రీనివాస్, నాళ్ల సాయి చందు, శ్రీరామ్, సునీల్, బండారు కృష్ణయ్య, చారుగుళ్ల వెంకట నాగభూషణం, వుడత నగేష్ కుమార్, కటుకూరి హరిబాబు, సంకా వెంకన్న, కొదుమూరి సాయి, దేసు అంజయ్య పాల్గొన్నారు.

అయ్యప్పకు పూజలు

చంద్రుగొండ: మండలకేంద్రం చంద్రుగొండలో అయ్యప్ప జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పడి పూజ జరిపించారు. పూజారి వీవీ వేణుగోపాల శర్మ పూజలు చేశారు.

మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

అశ్వాపురం: మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో ఉపాధి హామీ పనుల వద్ద కూలీలతో కలిసి శుక్రవారం ఉపాధి హామీ కూలీలకు సర్పంచ్ మర్రి మల్లారెడ్డి మజ్జిగ ప్యాకెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్, ఫీల్డ్ అసిస్టెంట్ పర్శిక భాస్కర్, శ్రీనివాసరెడ్డి, కూలీలు పాల్గొన్నారు.

ఐక్యతతో అభివృద్ధికి కృషి చేద్దాం

అశ్వాపురం: మన ఊరి బలగంగా గ్రామస్తులందరం ఐక్యతతో గ్రామాభివృద్ధికి కృషి చేద్దామని మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి అన్నారు. గ్రామంలో సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, ఉపసర్పంచ్ సుధీర్ ఆధ్వర్యంలో శుక్రవారం పాత గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బలగం సినిమాను ప్రదర్శించారు. గ్రామంలో చిన్నారులు, వృద్ధులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై బలగం సినిమాను వీక్షించారు.

రెండు క్వింటాళ్ల బియ్యం స్వాధీనం

భద్రాచలంటౌన్: పట్టణం నుంచి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని శుక్రవారం సివిల్ సప్లయిస్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక లంబాడీ కాలనీ నుంచి రెండు క్వింటాళ్ల బియ్యంను ఆటోను తరలిస్తున్నారనే సమాచారంతో స్వాధీనం చేసుకుని ఆటోను సీజ్ చేసినట్లు డీటీ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ ఘటనలో రాయపుడి నవీన్ కేసు చేశామని పేర్కొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

దమ్మపేట: అంబేడ్కర్ జయంతి సందర్భంగా న్యూస్టార్ ఫౌండేషన్ తరపున ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ సురేష్ రామాల ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ సురేష్ రామాల నిర్వహించబడిన ఉచిత వైద్య శిబిరాన్ని జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. సుమారుగా 250 మందికి డాక్టర్లు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కందిమళ్ల సర్వేశ్వరరావు, ఎంపీటీసీ భాస్కర రావు, వెంకయ్య, వేణు పాల్గొన్నారు.

సామాజిక మాధ్యమాల్లో నువ్వా.. నేనా!

బూర్గంపాడు: పినపాక నియోజకవర్గంలో నాయకులు సామాజిక మాధ్యమాల వేదికగా నువ్వా, నేనా అంటూ విమర్శలు, ప్రతివిమర్శలు చేసుకుంటున్నారు. నిన్నటి వరకు బీఆర్ఎస్‌లో కొనసాగిన మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం తన అనుచరగణంతో రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన విప్ రేగా కాంతారావును ఉద్దేశించి 'మీరు ఎన్ని డ్రామాలు చేసిన కథ కంచికే, మీరు ఇంటికే' అని సోషల్ మీడియా వేదికగా ఆరోపణ చేశారు. దీనికి ప్రతిగా విప్ కూడా 'నీ డ్రామాలు ప్రజలకు బాగా తెలుసు.. నీకు కౌంట్‌డౌన్ స్టార్ట్' అంటూ ప్రత్యారోపణ చేశారు. వీరికి మద్దతుగా ఇరువురి అనుచరులు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటున్నారు.

చిరస్థాయిగా అంబేడ్కర్ సేవలు

అంబేడ్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని పలువురు వక్తలు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేడ్కర్ జయంతి జిల్లావ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు చోట్ల పండ్లు పంపిణీ, అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అంబేడ్కర్ గొప్పతనాన్ని కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్


మణుగూరుటౌన్: పీవీకాలనీలో అంబేడ్కర్ విగ్రహనికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న సింగరేణి జీఎం రాంచందర్, ఉద్యోగులు


అన్నపురెడ్డిపల్లి: కేక్ కట్ చేస్తున్న చిన్నారులు


భద్రాచలంఅర్బన్: బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


అశ్వాపురం: నివాళులర్పిస్తున్న భారజల కర్మాగారం జీఎం కేవీ.థాలే, ఉద్యోగులు


బూర్గంపాడు: సారపాకలో..


అశ్వారావుపేట: వ్యవసాయ కళాశాలలో..


మణుగూరు రూరల్ : అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న న్యాయమూర్తి వెంకటేశ్వర్లు


దమ్మపేట: నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు


దుమ్ముగూడెం: ములకపాడులో..


కరకగూడెం: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళి..


అశ్వారావుపేటరూరల్: నివాళులర్పిస్తున్న దృశ్యం


ములకలపల్లి : వైఎస్సార్‌టీపీ ఆధ్వర్యంలో..


గుండాలలో..


చర్లలో..


చంద్రుగొండ : నివాళులర్పిస్తున్న ఎంపీపీ పార్వతి


భద్రాచలంటౌన్: వృద్ధాశ్రమంలో అన్నదానం..

దేశసంపద కార్పొరేటర్లకు..


మాట్లాడుతున్న షాబీర్‌పాషా

దుమ్ముగూడెం: దేశంలో బీజేపీ దేశభక్తి పేరుతో దేశ సంపద కొల్లగొడుతూ కార్పొరేటర్లకు కట్టబెడుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి షేక్ షాబీర్‌పాషా అన్నారు. శుక్రవారం సీపీఐ ప్రజాచైతన్య యాత్ర మండలానికి చేరుకుంది. ముందుగా పార్టీ శ్రేణులు పర్ణశాల దగ్గర యాత్రకు ఘనంగా స్వాగతం పలికి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం లక్ష్మీనగరంలో పార్టీ మండలాధ్యక్షుడు రావులపల్లి రవికుమార్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ... ప్రజలను మతవిద్వేషాలకు రెచ్చగొడుతూ ప్రజల మనోభావాలతో వ్యాపారం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అధికార బీఆర్ఎస్‌తో పొత్తు ఉన్నప్పటికీ ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడుతుందన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్, అయోధ్య, ముత్యాల విశ్వనాథం, ఏపూరి బ్రహ్మం, నరాట ప్రసాద్, కల్లూరు వెంకటేశ్వరరావు, కొండా శ్రీనివాస్ రావు, రావులపల్లి పృథ్వీ, కిలిమి ఎల్లారెడ్డి, నోముల రామిరెడ్డి, తాటిపూడి రమేష్, నాయకులు మీడియం బాబురావు మర్మం చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

మణుగూరు రూరల్ : అగ్నిమాపక వారోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఓ జి.శ్రీనివాస్ మాట్లాడుతూ వారం పాటు పట్టణంలోని ఆస్పత్రులు, సినిమా హాళ్లు, పెట్రోల్ బంక్‌లు, లాడ్జీలు, ఫంక్షన్ హాళ్లలో అగ్నిప్రమాదాల నివారణ, రక్షణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. అనంతరం అమరులైన అగ్నిమాపక సిబ్బందికి రెండు నిముషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.


అమరులైన ఫైర్ సిబ్బందికి నివాళులర్పిస్తున్న ఉద్యోగులు

వీఓఏల నిరసన


నిరసన వ్యక్తం చేస్తున్న వీఓఏలు

అశ్వారావుపేటరూరల్: రాష్ట్ర ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు శుక్రవారం స్థానిక వీఓఏలు నిరసన, ప్రదర్శన చేపట్టారు. స్థానిక రింగ్ రోడ్డు సెంటర్లో గల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి ఆ సంఘం ఆధ్వర్యంలో పూలమాల వేసి వినతిపత్రం అందజేసి, నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రింగ్ సెంటర్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. కనీసం గౌరవ వేతనాన్ని రూ.26 వేలకు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఓఏలు ఎస్‌కె.షాహీన్, బేబి బుజ్జి, శివ కుమారి, జయలక్ష్మి, సుజాత పాల్గొన్నారు.

స్థలం ఉన్న వారికి రూ.10 లక్షలు ఇవ్వాలి

దుమ్ముగూడెం: రాష్ట్రంలో సొంత ఇంటి స్థలం ఉన్న ప్రతీ నిరుపేదకు ప్రభుత్వం రూ.10 లక్షలు ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కెచ్చెల రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని చిన్నార్లగూడెం గ్రామంలో ప్రగతిశీల మహిళా సంఘం, రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో చెప్పినటువంటి హామీలను అమలు చేయాలన్నారు. రేషన్ షాపులలో 12 రకాల నిత్యావసర వస్తువులకు పూర్తి సబ్సిడీకి పంపిణీ చేయాలన్నారు. పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సాయన్న, నాయకులు వీరభద్ర, ముద్రరాజు, శంకర్, కల్లూరి శంకర్, కొమరం బాబు, కనితి శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

తులసమ్మ జాతర ప్రారంభం


హోమం నిర్వహిస్తున్న అర్చకులు

దుమ్ముగూడెం: మండలంలోని లచ్చిగూడెం గ్రామంలో తులసమ్మ తల్లి జాతరను అర్చకులు దుడ్ల రాఘవ శర్మ ఆధ్వర్యంలో దేవర బాలలు చిరంజీవిలు శుక్రవారం అంగరంగవైభవంగా ప్రారంభించారు. స్థానిక సర్పంచ్ చంటి సమక్షంలో సొంది చెంచయ్య దంపతులు పూజలు చేసి ప్రారంభించారు. మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా దుర్గా దేవి అలంకరణలో ఉన్న అమ్మవారికి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పిల్లలు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న విద్యుత్ ఉద్యోగులు

దమ్మపేట: రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించని కారణంగా ఈ నెల 17న ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు పిలుపునివ్వగా జేఏసీ నాయకులు సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు. శుక్రవారం మండలంలోని మందలపల్లి గ్రామంలో గల విద్యుత్ సెక్షన్ ఆఫీస్ వద్ద అశ్వారావుపేట సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ... గతేడాది ఏప్రిల్ నాటికి వేతన సవరణ చేయాల్సిన ప్రభుత్వం, నేటికి చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహనరావు, రామకృష్ణ, వెంకటరాజు, వెంకటేశ్వరరావు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

సేవచేయాలనే ఆలోచన ఉండాలి

కరకగూడెం: సమాజంలోని నిరుపేదలకు ప్రతీ ఒక్కరికి సేవచేయాలనే ఆలోచన రావాలని ఏడూళ్ల బయ్యారం సీఐ బూర రాజగోపాల్ అన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ సభ్యులు ఎస్‌కె.సోందుపాషా ఆధ్వర్యంలో మండలంలోని వలస ఆదివాసీ గ్రామమైన పడిగాపురం గ్రామస్తులకు దోమతెరలు, సోలర్‌లైట్లు పంపిణీ చేశారు. అనంతరం సీఐ మాట్లాడుతూ... ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించి మరిన్ని కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జీవన్ రాజ్, పోలీస్ సిబ్బంది, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


దోమతెరలను చూపుతున్న గ్రామస్తులు

పొంగులేటి సేనలో సైనికుడిలా పనిచేస్తాం


మాట్లాడుతున్న పాయం వెంకటేశ్వర్లు

మణుగూరుటౌన్: పొంగులేటి శ్రీనివాసరెడ్డి సేనలో సైనికుల్లా పనిచేస్తామని పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మణుగూరు మండలంలోని హన్‌మాన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రజాదరణ కలిగిన నేత పొంగులేటిని బీఆర్ఎస్ పార్టీ అవసరానికి వాడుకొని ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా సస్పెండ్ చేయడం దారుణమన్నారు. ప్రజలకు సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం ఈ విధంగా ప్రశ్నించే గొంతుకకులను నొక్కే ప్రయత్నం చేయడాన్ని తెలంగాణ ప్రజలు చూస్తూ ఊరుకోరన్నారు. ఇప్పటికే పినపాక నియోజకవర్గంలో అనేక మంది పార్టీకి రాజీనామా చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కరివేద వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్‌లు పుచ్చకాయల శంకర్, కనకయ్య, తరుణ్‌రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నలుగురిపై వేధింపుల కేసు

అశ్వారావుపేటరూరల్: అదనపు కట్నం కోసం వివాహితను వేధిస్తున్న భర్తతోపాటు మరో ముగ్గురిపై శుక్రవారం కేసు నమోదైంది. పేరాయిగూడెం గ్రామపంచాయతీ పరిధి ఇందిరాకాలనీకి చెందిన మాదాసు తనూషా భవానీకి, అల్లూరి సీతారామ రాజు జిల్లా యటపాకకు సాయిరాం గణేష్‌తో మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. కొంత కాలంగా ఆమెను భర్త, అత్తమామలు, ఆడపడుచు అదనపు కట్నం కోసం వేధిస్తుండగా, బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు.

అప్పారావుపేట వాసిపై..

దమ్మపేట: మండలంలోని అప్పారావుపేటకు చెందిన చల్లం మహేష్, వరలక్ష్మి 2021లో ప్రేమ వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత రూ.5 లక్షల కట్నం తేవాలని అత్తింటివారు వరలక్ష్మిని వేధిస్తుండగా, ఈనెల 6న మద్యం మత్తులో మహేష్ తన భార్యను అనుమానంతో వేధించాడు. దీంతో ఆమె ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపారు.

దాడికి పాల్పడిన దంపతులపై..

అశ్వారావుపేటరూరల్: భూమి పట్టాకు సంబంధించి దాడి చేసిన దంపతులపై శుక్రవారం పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని పాపిడిగూడేనికి చెందిన మూళ్లపూడి రామలక్ష్మి తన భూమి పట్టా పుస్తకాన్ని ఇవ్వాలని మరిది కృష్ణను అడిగేందుకు వెళ్లింది. ఈ విషయంలో గొడవ జరగగా, కృష్ణ, ఆయన భార్య సత్యవేణి కలిసి రామలక్ష్మిపై దాడి చేయడంతో ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

ఆయుష్మాన్ వార్షికోత్సవ ర్యాలీ


చంద్రుగొండ: ర్యాలీ నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది


దమ్మపేటలో..

చంద్రుగొండ: ఆయుష్మాన్ వార్షికోత్సవ ర్యాలీ వైద్య శాఖ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. చంద్రుగొండ ఆరోగ్యకేంద్రం, పోకలగూడెం ఉపకేంద్రంలో ర్యాలీలు చేశారు. అనంతరం యోగా ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. కేజీబీవీ విద్యాలయంలో ఎంఎల్‌హెచ్‌పీ యాస్మిన్ ఆరోగ్య విద్యాబోధన చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శంకరమ్మ, లక్ష్మి, ఎండీ.ఇమాం, సభిహా, చంద్రకళ, రమాదేవి, సునిత పాల్గొన్నారు.

దమ్మపేట: మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో గల ఆరోగ్య ఉప కేంద్రం ఆధ్వర్యంలో ఆరోగ్య మేళా కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగిస్తూ, ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మేళా కార్యక్రమంను కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం భద్రమ్మ, ఆశ కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభంకాకముందే శిథిలావస్థకు..

- బీటలు బారుతున్న వైకుంఠధామం నిర్మాణాలు

అశ్వాపురం: మండల పరిధిలోని నెల్లిపాక గ్రామ పంచాయతీలో ప్రభుత్వం నిర్మించిన వైకుంఠ ధామం ప్రారంభం కాకముందే బీటలు బారుతోంది. ప్రభుత్వం ఉపాధి హామీ నిధులు రూ.10 లక్షలతో గ్రామంలో వైకుంఠధామం నిర్మించారు. నిర్మాణం పూర్తయి ప్రజలకు వినియోగంలోకి వచ్చే సమయంలో గత జూలైలో వచ్చిన వరదలకు వైకుంఠధామం పూర్తిగా నీట మునిగింది. వరదల వల్ల భూమి కుంగిపోవడంతో క్రమ క్రమంగా వైకుంఠ ధామం బీటలు బారుతోంది. దహన కార్యక్రమాలు నిర్వహించకముందే వరదలతో బీటలుబారుతూ శిథిలావస్థకు చేరుతోంది. గ్రామస్తులు వైకుంఠధామంలో కార్యక్రమాలు నిర్వహించకుండా గోదావరి ఒడ్డునే నిర్వహిస్తున్నారు. అధికారులు స్పందించి బీటలు బారుతున్న వైకుంఠధామంకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


నెల్లిపాకలో బీటలు బారిన వైకుంఠధామంలోని దిమ్మె